ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉండాలి

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


కౌన్సిలర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 26 : పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉండాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారంతో పదవీ కాలం పూర్తయిన పరకాల మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లను హనుమకొండలోని తన నివాసంలో ఆయన సన్మానించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఐదేండ్ల పాటు ప్రజా సేవ చేసే అవకాశం రావడం అదృష్టమన్నారు. పదవిలో లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలన్నారు. పరకాలలో అధికార పార్టీ ఆగడాలు, వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాడే వారికి భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు గండు రాము

దామెర, జనవరి 26 : ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయమంటే మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రాము అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనుల కోసం టెండర్లు పిలువకుండా జాప్యం చేయవద్దని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించినందుకు ఆయన దిష్టిబొమ్మలను దహనం చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. మాజీ వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ మాట్లాడుతూ పదేళ్లుగా నియోజవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన చల్లా ధర్మారెడ్డిని ఎమ్మెల్యే దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసమన్నారు. దిష్టిబొమ్మలపై కాకుండా నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ దృష్టి సారించాలని హితవు పలికారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, గరిగె కృష్ణమూర్తి, దామెరుప్పుల శంకర్, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

పరకాల, జనవరి 26 : పట్టణంలోని ఒకటో వార్డు పరిధి సీఎస్ఐ కాలనీలో ఏర్పాటు చేసిన బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు.

జిల్లా ప్రజా పరిషత్, హనుమకొండ.
టెండరు నోటీసు

ఆర్.సినెం.ఎ8/3938/2014 తేది.25.01.2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు వ్యాపారస్తులకు తెలియచేయునది ఏమనగా జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ ఆధీనములో గల ఈ క్రింద తెలుపబడిన షటరులను నెలసరి అద్దెపై (3) సంవత్సరముల కాలమునకు కేటాయించుటకు గాను టెండరులను ఆహ్వానించుచున్నాము.

1. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ షటర్ నెం.4,5,6 & 7 (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
2. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ మొదటి అంతస్తులో (754.16 +732.11 Sft.) (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
1. జూలైవాడ రోడు సైడ్ షటర్ నెం.1,2 & 3

టెండర్లు సమర్పించుటకు నిర్ణయించిన తేదీలు

1. టెండర్ దరఖాస్తు స్వీకరించుటకు ఆఖరు తేది.	: 01.02.2025 సా 5.00 గంటల వరకు
2. టెండర్ షెడ్యూలు పంపిణీ చేయు తేది.	: 04.02.2025 సా 5.00 గంటల వరకు
3. పూర్తి చేసిన టెండర్లను స్వీకరించుటకు ఆఖరు తేది.	: 06.02.2025 సా 5.00 గంటల వరకు
4. టెండర్ తెరుచుట & పరిశీలించుట తేది.	: 07 .02.2025 మ 3 .00 గంటలకు

ఇతర వివరములకు కార్యాలయ పని వేళలలో కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి
జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, VALUGUBELLY RANGA REDDY (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI RANGAREDDY (OLD NAME), To VALUGUBELLY RANGA REDDY (New Name) for all purposes.

CHANGE OF NAME
I, VALUGUBELLY SAR REDDY, s/o, VALUGUBELLY MALLA REDDY R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI SAR REDDY, S/O. V. MALLAREDDY(OLDNAME), To VALUGUBELLY SAR REDDY, s/o VALUGUBELLY MALLA REDDY (New Name) for all purposes.

WANTED
jobs Apply Now!
★MEDICAL SHOP STAFF (Experienced.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB-Technicians (Exp.), OT-Technicians (Exp.)
Cont: Guardian Hospital, Wgl. 12 to 2 PM.
NTW-467

CHANGE OF NAME
I, VALUGUBELLY LACHAMMA (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI LACHAMMA (OLD NAME), To VALUGUBELLY LACHAMMA (New Name) for all purposes.

CHANGE OF NAME
I, VALUGUBELLY SHIRESHA (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI SHIRISHA (OLD NAME), To VALUGUBELLY SHIRESHA (New Name) for all purposes.

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హనుమకొండ : కలెక్టరేట్‌లో జెండాకు వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, అధికారులు

హనుమకొండ : కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

వరంగల్ : బల్దియాలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అధికారులు

హనుమకొండ చౌరస్తా : గణతంత్ర వేడుకల్లో కేయూ నివేదికను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

ఘనంగా గణతంత్ర దినోత్సవం

- ఊరూరా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కూడళ్లలో వేడుకలు
- జెండాలు ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, జనవరి 26 : జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరూరా, వాడవాడలా జాతీయ జెండాలను ఎగురవేశారు. హనుమకొండలోని పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ ప్రావీణ్య జాతీయ జెండాను ఎగురవేసి, పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝాతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఎం వెంకట్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే, సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నక్కలగుట్టలోని విద్యుత్‌భవన్‌లో టీజీఎన్పీడీసీఎల్ హెచ్‌ఆర్డీ ఇన్‌చార్జి బీ అశోక్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. టీఎన్జీవో కార్యాలయంలో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి జెండాలు ఆవిష్కరించారు. అలాగే, గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మేయర్ సుధారాణితో కలిసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, కాకతీయ యూనివర్సిటీలో వీసీ ఆచార్య కే ప్రతాప్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు, నిట్ జాతీయ సాంకేతిక సంస్థ(ఎన్ఐటీ) పరిపాలనా భవన ఎదుట నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతేకాకుండా కాజీపేటలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బావుసింగ్, పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, జీఆర్పీలో సీఐ రామ్మూర్తి, ఆర్పీఎఫ్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సంజీవరావు , రైల్వే స్టేషన్‌పై స్టేషన్ మాస్టర్ అగ్గి రవీందర్, మెయిన్ రోడ్డులోని జీపుల అడ్డా వద్ద జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, రైల్వే ఓబీసీ అసోసియేషన్ కార్యాలయంలో అసోషియేషన్ జోనల్, డివిజన్ అధ్యక్షులు చంద్రమౌళి, రేండ్ల రమేశ్, వడ్డేపల్లి ట్యాంక్ బండ్ పై వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోల్లెపల్లి రాజేశ్వర్‌రావు, ఎఫ్‌సీఐలో మేనజర్లు ధీరాజ్ కుమార్, శ్రీధర్, శ్యాం ప్రసాద్, రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్‌లో సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ జెండా ఎగురవేశారు. పరకాలలోని క్యాంపు కార్యాలయం, అమరధామంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నారాయణ, పోలీస్ స్టేషన్‌లో సీఐ కాంతి కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సుష్మ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ జెండాలు ఆవిష్కరించారు. ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సంతోశ్‌కుమార్, పీహెచ్‌సీలో వైద్యాధికారి స్పందన, విద్యుత్ కార్యాలయంలో ఏఈ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్ జెండాను ఎగురవేశారు. దామెరలో తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి బాలరాజు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏవో రాకేశ్, ఎస్సై కొంక అశోక్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎల్కతుర్తిలో సీఐ పులి రమేశ్, తహసీల్దార్ జగత్‌సింగ్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏవో రాజుకుమార్, వైద్యురాలు దీపిక, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎంఈవో సత్యనారాయణ జెండాలు ఎగురవేశారు. ధర్మసాగర్‌లో పీఏసీఎస్ ఛైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్ జెండాలు ఎగురవేశారు. వేలేరులో ఎస్సై అజ్మీర సురేశ్, తహసీల్దార్ హెచ్ కొమి, మండల ప్రత్యేకాధికారి మల్లయ్య, హెచ్ఎం రాజన్న, బీఆర్ఎస్ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజ్ జెండాలు ఆవిష్కరించారు. ఐనవోలులో ఎస్సై పస్తం శ్రీనివాస్, తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఏవో సునీల్‌కుమార్ రెడ్డి, ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు జెండాలు ఆవిష్కరించారు. శాయంపేటలో సీఐ రంజిత్ రావు, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఎంఈవో భిక్షపతి, చేనేత సంఘం చైర్మన్ శంకర్ లింగం జెండాలను ఆవిష్కరించారు. కమలాపూర్‌లో ఎంపీడీవో జీ బాబు, సీఐ హరికృష్ణ జెండాలు ఎగురవేశారు. మడికొండలో ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్, కార్పొరేటర్ మునిగాల సరోజన, మహిళా ప్రాంగణం మేనేజర్ జయశ్రీ జెండాలు ఎగురవేశారు. నడికూడలో తహసీల్దార్ నాగరాజు, ఇన్‌చార్జి ఎంపీడీవో చేతన్ కుమార్, ఏవో పోరిక జైసింగ్, బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు దురిశెట్టి చందు జెండాలు ఆవిష్కరించారు.

పరేడ్ గ్రౌండ్‌లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, సీపీ అంబర్ కిశోర్ ఝా

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలువురు ఉత్తమ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ ప్రావీణ్య, పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

కాజీపేట : చౌరస్తాలో జీపుల అడ్డాలో జెండా ఎగుర వేస్తున్న జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్

హనుమకొండ : జెండాకు వందనం చేస్తున్న టీఎన్జీవోలు

నడికూడ : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నాగరాజు

వేలేరు : పోలీస్ స్టేషన్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్సై సురేశ్, సిబ్బంది

శాయంపేట : జెండాను ఆవిష్కరించిన సీఐ రంజిత్‌రావు

కమలాపూర్ : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న సీఐ హరికృష్ణ, ఎస్సై వీరభద్రారావు

పరకాల : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ సుష్మ

ఎల్కతుర్తి : జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జగత్‌రెడ్డి

ఐనవోలు: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ విక్రమ్‌కుమార్

మడికొండ : అయోధ్యపురం రోడ్డులో..

ఆత్మకూరు : జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

ఎస్ఆర్‌లో ముగిసిన స్పార్క్‌రిల్

హసన్‌పర్తి, జనవరి 26 : ఎస్ఆర్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు చేపట్టిన స్పార్క్‌రిల్ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి వరదారెడ్డి, ఛాన్సలర్ ఏ మధుకర్‌రెడ్డి, వీసీ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ ఏవీవీ సుధాకర్, స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్లు శశిధర్ రెడ్డి, భావనా పాణిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన వెల్కమ్ డాన్స్, కాక్టెయిల్ థీమ్ పర్ఫార్మెన్స్, హనుమాన్ థీమ్, గర్ల్స్ థీమ్ షోకేస్ వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రసిద్ధ గాయనీ శణ్ముఖప్రియతో పాటు సంగీత బృందం తమ ప్రదర్శనతో అలరింపచేశారు.

ఆటోను ఢీకొట్టిన లారీ

ఐనవోలు, జనవరి 26 : ఆటోను లారీ ఢీకొట్టిన ఘటన పంథిని శివారులో చోటు చేసుకుంది. ఎస్సై పస్తం శ్రీనివాస్, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కక్కిరాలపల్లిలోని ఫర్టిలైజర్ షాపు నుంచి ఎరువుల బస్తాలు వేసుకొని ఆటోలో పంథినిలోని ఓ రైతుకు ఇంటికి తీసుకవెళ్లుతుండగా పంథిని శివారులోని బిడ్జి వద్ద చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన ఇనుప స్తంభాల లోడ్ వచ్చిన లారీ ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ చిర్ర రాజు తలకు తీవ్రగాయమైంది. స్థానికులు 108 వాహనంలో రాజును ఎంజీఎంకు తరలించారు. ఇక్కడ ఆటోను ఢీ కొట్టిన లారీనే మామునూర్ వద్ద బోల్తా పడినట్లుగా పోలీసులు తెలిపారు.

'బీవీ రావు ఆశయాలను కొనసాగిస్తాం'

న్యూశాయంపేట, జనవరి 26 : కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన బీవీ రావు ఆశయాలను కొనసాగిస్తామని నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. బీవీ రావు వర్ధంతి సందర్భంగా హంటర్ రోడ్డులోని నెక్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉడికించిన కోడి గుడ్లను పంపిణీ చేశారు. అలాగే, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. నెక్ వరంగల్‌పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావు, పీ రామారావు, గాదె రాజేందర్, సీహెచ్ దేవేందర్‌రెడ్డి, రాజేశ్వర్, యుగంధర్ రావు, రాజేశ్, రవీందర్, కరుణాకర్, పొత్కనూరి శ్రీనివాస్, చందా సుమన్ పాల్గొన్నారు.

ప్రశ్నించేవారి హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

జెండాను ఆవిష్కరించిన దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, జనవరి 26 : మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే శక్తులు, ప్రజల హక్కులను కాలరాస్తూ, అక్రమ కేసులు, అరెస్టులకు తెగబడుతున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినయ్ భాస్కర్ పాల్గొని అంబేద్కర్, గాంధీ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఆర్టికల్ 3 కారణంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా వెలుగొందిందన్నారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు విద్య, వైద్యం అద్భుతంగా అందించినట్లు చెప్పారు. ప్రజాస్వామ్య శక్తులు ఏకమై రాజ్యాంగం పటిష్టంగా అమలయ్యేలా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, బీఆర్ఎస్ నాయకులు నయీమొద్దీన్, జానకిరాములు, రవీందర్‌రావు, రెంటాల కేశవరెడ్డి, పోలపల్లి రామ్మూర్తి, ఎల్లావుల లలితా యాదవ్, వెంకన్న, రఘు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ తిరుపతి తదితరులు

ఘనంగా ఏకశిలా కాలేజీ స్పార్క్లింగ్

ఐనవోలు, జనవరి 26 : మండలంలోని పున్నేల్ క్రాస్ సమీపంలోని ఏకశిలా ఈ-టెక్నో స్కూల్‌లో ఏకశిలా జూనియర్ కళాశాల స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్ ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మామునూర్ ఏసీపీ బీ తిరుపతి, సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ పాల్గొన్నారు. ఏకశిలా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సినీ గేయ రచయిత కాసర్ల శ్యాం మాట్లాడుతూ మన జీవితం ఎక్కడ మొదలైంది అనేది ముఖ్యం కాదని, మనం ఎంత ఉన్నత స్థాయిలో నిలిచామనేదే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు బేతి కొండల్‌రెడ్డి, ముచ్చ జితేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాళ్లు ఈ తిరుపతిరెడ్డి, జీ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున హోండా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

వరంగల్, జనవరి 26 : రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం వరంగల్ ములుగు రోడ్డులోని నాగార్జున హోండా షోరూం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ములుగురోడ్డు నుంచి ఎంజీఎం జంక్షన్ వరకు ర్యాలీ జరిగింది. ర్యాలీ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించి వాహనం నడుతున్న వారికి ట్రాఫిక్ పోలీసులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాగార్జున హోండా షో రూం మేనేజర్ సిద్ధార్థ, దిలీప్, సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న షో రూం సిబ్బంది

పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య

ఎల్కతుర్తి, జనవరి 26 : పెళ్లి కావడం లేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన తిమ్మాపూర్ శివారులో జరిగింది. ధర్మసాగర్ మండలం సీతంపేటకు చెందిన బొక్క సుమన్(32) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. సుమన్ తనకు పెళ్లి కావడం లేదని తరుచూ తల్లిదండ్రులకు చెప్పుకుంటూ బాధపడేవాడు. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెంది మండలంలోని తిమ్మాపూర్ శివారులోని సొంత వ్యవసాయ భూమి వద్ద శనివారం పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించి, వెంటనే 108లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

కుటుంబ కలహాలతో మరొకరు..

ఆత్మకూరు, జనవరి 26 : కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. ఆత్మకూరు మండలం కటాక్షపురం గ్రామానికి చెందిన బైరబోయిన నాగరాజు(30) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కామారం గ్రామానికి చెందిన శ్రీదేవితో అతడికి 2021లో వివాహం జరిగింది. కొద్ది రోజులుగా భార్య, భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల పెద్ద మనుషులు సమక్షంలో పంచాయితీ చేసి, నచ్చజెప్పి పంపారు. సంక్రాంతి పండుగకి శ్రీదేవి పుట్టింటికి వెళ్లగా శనివారం నాగరాజు అక్కడి వెళ్లి భార్య పిల్లలను తీసుకొచ్చాడు. రాత్రి భోజనం చేశాక వాంతులు చేసుకుంటుంటే భార్య, తల్లి అడుగగా పురుగుల మందు తాగినట్లు చెప్పాడు. వెంటనే అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ నాగరాజు మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజలింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు వాహనం ఢీకొని మహిళ మృతి

ఎల్కతుర్తి, జనవరి 26 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం... ఎల్కతుర్తికి చెందిన జంగం స్వరూప(54) తన బంధువుల ఫంక్షన్‌కు వెళ్లేందుకు ఆదివారం తెల్లవారుజామున నడుచుకుంటూ బస్టా